జెసిగా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా ఎం వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వం జరిపిన బదిలీలలో భాగంగా నెల్లూరుకు జాయింట్ కలెక్టర్గా ఎం వెంకటేశ్వర్లు నియామకం చేస్తూ జారీ చేసింది. వెంకటే శ్వర్లు గతంలో నెల్లూరు జిల్లాలో బుచ్చిరెడ్డి పాలెంలో ఎంఆర్ఓగా పనిచేయడమే కాక నెల్లూరు జిల్లాకు ఆయన సురపరిచితులు. ప్రస్తుతం ఆయన కాకినాడలో డిఆర్ఓగా పనిచేసి అంతరం ప్రమోషన్‌పై నెల్లూరుకువస్తున్నారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి: ఆర్డీవో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు ఆర్.డి.ఓ.నాగ సంతోష్ అనూష సూచించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ పెన్నానదిలో వర్షాల నేపథ్యంలో నీటి విడుదల సందర్భంగా 30 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పెన్నానది ఒడ్డున ఉండే ప్రజలందరూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ఎవరైనా సరే చేపల వేటకు వెళ్లాలని ఆలోచిస్తే అది పెను ప్రమాదమేనని, సందర్శకులు కూడా ఆ నది పరివాహక ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు .తెలుగుగంగ, సంగం అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకొని, ప్రజలను అప్రమత్తం చేసే చర్యలలో భాగంగా నెల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి చోట ప్రజలకు అవగాహన కలిగించేలా ఆటో దప్పు ప్రచారం వేయించామని, అధికారులను కూడా ఆయా ప్రాంతాలలో విధులు ఏర్పాటు చేశామని, కావున ప్రజలందరూ పూర్తిగా సహకరించి, నదీ ఒడ్డున ఉండే వారందరూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 21 సెప్టెంబరు, 2025 | 4 పేజీలు

జిల్లా పోలీసు కార్యాలయంలో

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నేడు "వృక్ష సంపద పెంచడం ద్వారా హరిత పర్యావరణాన్ని ప్రోత్సాహించడం" అనే అంశంపై జిల్లా ఎస్పీఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) సౌజన్య ఆద్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం నందు మొక్కలు నాటి, అనంతరం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం వేసి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్స్, పోలీస్ కార్యాలయాల నందు సుమారు 500 పైగా మొక్కలు నాటి స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.ప్రతి ఒక్కరూ కనీసం పది మొక్కలను నాటాలని పిలుపు.అనంతరం అడిషనల్ ఎస్పీతో పాటుగా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ మొక్కలను నాటి మొక్కల సంరక్షణ కొరకు బాధ్యతలు తీసుకుంటామన్నారు.అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఆయా స్టేషన్‌లలో పోలీసు అధికారులు, సిబ్బంది పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ.సౌజన్య,ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్,ఎస్ బి -2 సీఐ శ్రీనివాస రెడ్డి వెల్ఫేర్ రాజారావు, ఆర్ ఐ యం టీ హరిబాబు, దర్గామిట్ట సీఐ రోశయ్య, ఆర్ ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం వైపు

రైతులు మొగ్గు చూపేలా కృషి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా చేయడమే లక్ష్యంగా వ్యవసాయ సంబంధిత అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కోరారు. కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖలైన హార్టికల్చర్, పశుసంవర్ధక , మైక్రో ఇరిగేషన్, సహకార, ప్రకృతి వ్యవసాయం , మత్స్యశాఖల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీపై మండలాల వారీగా రైతుల అవసరాలను గుర్తించి అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ప్రతి రైతుకు నిర్ణీత కార్డులను అందచేసి యూరియా పంపిణీ వివరాలను అందులో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతుల అవసరాలకు అనువైన యంత్రాలను గుర్తించాలని, యంత్రాల ఖరీదు, కూలీల ద్వారా అయ్యేటువంటి ఖర్చు రెండింటిని బేరీజు వేసి రైతులకు అవగాహన కలిగించాలన్నారు. అలాగే యంత్రాల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. అదేవిధంగా సిసిఆర్ కార్డుల ద్వారా నిర్ణీత సమయంలోనే బ్యాంకు రుణాలు ఇప్పించాలన్నారు. మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి ఈ సంవత్సరానికి నిర్దేశించిన 6000 హెక్టార్లకు సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ను అక్టోబర్ మొదటివారం లోపు మంజూరు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపేలా మరింత కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, డి సి ఓ గురప్ప, మత్స్యశాఖజెడి శాంతి, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్ పాల్గొన్నారు

దగదర్తి ఎయిర్‌పోర్ట్ పనులు త్వరలో ప్రారంభం

- స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు

విశాలాంధ్ర- దగదర్తి: విమానాశ్రయ ప్రాజెక్టు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు తెలిపారు. శనివారం ఆయన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి దగదర్తి ఎయిర్‌పోర్ట్ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ దగదర్తిలో సుమారు 1,370 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే శంకుస్థాపన జరిగిందని, ఇటీవల ఆర్ఎఫ్పి ప్రక్రియను ప్రారంభించినట్లు వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌లో భోగాపురం విమానాశ్రయంలాగా ఇక్కడ కూడా ప్రైవేట్ ఆపరేటర్లతో భాగస్వామ్యం కల్పించనున్నామని చెప్పారు. నవంబర్ లోగా దరఖాస్తులు ముగియనున్నాయని, డిసెంబర్ నాటికి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. దగదర్తి ప్రాంతం పరిశ్రమల అభివృద్ధికి అనువైన స్థలమని, కృష్ణపట్నం, రామయ్యపట్నం, దుగ్గరాజపట్నం వంటి పోర్ట్‌లకు సమీపంలో ఉండటం వల్ల విమానాశ్రయానికి మంచి వాణిజ్య అవకాశాలు ఉన్నాయని కృష్ణబాబు గుర్తించారు. భవిష్యత్తులో ఇక్కడ మెగా షిప్‌బిల్డింగ్ క్లస్టర్, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, బిపిసిఎల్ వంటి పరిశ్రమలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కావున ఈ విమానాశ్రయం ఆర్థికపరంగా వయబుల్‌గా మారుతుందని నమ్ముతున్నట్లు ఆయన వెల్లడించారు. అన్ని పనులు సజావుగా జరిగితే 2026లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో

ఇంటర్న్‌షిప్ కార్యక్రమంపై

అవగాహన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లా సమగ్రశిక్ష ఏ.పి.సిడి .వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలలో పనిచేసే వొకేషనల్ ట్రైనర్లకు దసరా సెలవులలో నిర్వహించబోవు ఇంటర్న్‌షిప్ కార్యక్రమంపై అవగాహన సదస్సు స్థానిక దర్గామిట్ట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగింది. ఈ సదస్సులో ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం వల్ల విద్యార్థులలో ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. మరియు భవిష్యత్‌లో వారి కాళ్ళపై వారు స్వయం కృషితో నిలబడి ఉన్నత శిఖరాలు అందుకుం టారు అని చెప్పారు. బాలికా శిశు సంక్షేమ అధికారి మమత మాట్లాడుతూ ఈ ఇంటర్న్‌షిప్‌లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకో వాలి ప్రభుత్వ పాఠశాలలో ఈ విధమైన కోర్సులు నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యమంలో మండల విద్యాశాఖ అధికారి మురళీధర్ ఏపీవో ప్రసాద్ వోకేషనల్ కోర్డినేటర్స్ పాల్గొన్నారు.జిల్లాలో పనిచేస్తున్న వోకేషనల్ ట్రైనర్లు హాజరయ్యారు.

విద్యార్థి దశలోనే

నాయకత్వం క్రమశిక్షణ అలవరచుకోవాలి

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : విద్యార్థి దశలోనే నాయకత్వం, క్రమశిక్షణ అలవరచుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. కావలి పట్టణం శాంతినగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల లో శనివారం అఖిల భారత విద్యార్థి పరిషత్ నెల్లూరు విభాగ్ ఆధ్వర్యంలో అభ్యాస వర్గ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, పోరాట తత్వం, క్రమశిక్షణ అలవర్చుకోవడం అత్యంత అవసరమని సూచించారు. విద్యార్థి సంఘాలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. నేను కూడా 1987లో కావలి జేబీ కాలేజీలో చదువుతున్నప్పుడు విద్యార్థి సంఘాల్లోచురుకుగా పనిచేశానని,అదే అనుభవం నన్ను నేటి స్థాయికి తీసుకువచ్చిందన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సమాజ సమస్యలపై అవగాహన కలిగేలా చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో ఎప్పుడూ రాజీ పడకూడదని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. పాఠ్య పుస్తకాల పాఠాలతో పాటు నిజ జీవిత పాఠాలను నేర్చుకోవాలని, అలా చేస్తేనే సమాజంలో మార్పు తేవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఏబీవీపీ నాయకులు భరత్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-మనుబోలు : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మనుబోలు లోని 14 మంది పారిశుద్ధ్య కార్మికులకు శనివారం అధికారులు ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు పూలమాల శాలువాతో సత్కరించారు. స్వచ్ఛంధ్రలో పారిశుద్ధ్యకార్మికులు చేస్తున్న సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికులు లేకుంటే పారిశుధ్యమే ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంతకుముందు రెండు సచివాలయాల వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఏఎంసీ చైర్మన్ గాలి రామక్కప్షారెడ్డి, పి రామకృష్ణయ్య, ఎంపి పి వజ్రమ్మ ,ఎం.పి డి.ఓ జలజాక్షి,సర్పంచ్ కంచి పద్మమ్మ ,ఎంపీటీసీ రాజేశ్వరి, పచ్చిపాల రామిరెడ్డి, రాష్ట్ర రైతు నాయకులు రాయపాటి కిరణ్, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గురుదయ్య ,చల్ల గిరి ప్రసాద్, సాని వెంకట రమణయ్య, రాజా గౌడ్ పాల్గొన్నారు.

సచివాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన ప్రతి నెలా మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రకార్యక్రములో భాగం గా రాపూరు మేజర్ పంచాయతీ లోని సచివాలయం 1 లో రాపూరు మండలాభివృద్ధి అధికారిణి భవా ని ప్రత్యక్ష పర్యవేక్షణలో పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ,కార్యదర్శి కవిత అధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ భవాని మాట్లాడుతు ప్రజలందరూ స్వచ్ఛత పాటించి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి దశరధ రామిరెడ్డి,హౌసింగ్ బోర్డు జెఈ రామకృష్ణ,రిటైర్డ్ ఇరిగేషన్ జెఈ సర్దార్, రాష్ట్ర ఎస్సి,ఎస్టి,బిసి మరియు మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురా లు,7 వ వార్డు సభ్యురాలు సయ్య ద్ ఆరీఫా, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంధి పాల్గొన్నారు.

పెరమన దుర్ఘటనలో
మృతుల కుటుంబాలను పరామర్శించిన సిపిఐ బృందం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పెరమన దుర్ఘటనలో చనిపోయినవారి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నాయకులు.ముత్తుకూరు గేట్ గుర్రాల మడుగు వద్ద ఉన్న మృతుడు బాల వెంగయ్య, భార్య ఆశీర్వాదమ్మ కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు దామా అంకయ్య మాట్లాడుతూ బాల వెంగయ్య తమ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం నాడు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బంధువుల్ని పరామర్శించడానికి వెళ్లే సంద ర్భంలో సంఘం పెరుమన వద్ద టిప్పర్ లారీ రాంగ్ రూట్లో వచ్చి వీళ్ల కార్ ను అతివేగంతో గుద్దడం ద్వారా డ్రైవర్తో సహా బాల వెంకయ్య బంధువులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దుర్ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర విషాదం నెలకొంది. నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ దుర్ఘటనపై వెంటనే స్పందించి ఈ ప్రమాదానికి కారకులైన వారిపై కఠిన చర్యలు చేపట్టి శిక్షించాల న్నారు. బాధిత కుటుంబాలకు సిపిఐ ఎప్పుడు అండగా ఉంటదని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామల మధు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, గిరిజన సమాఖ్య నాయకులు శేఖర్, ముక్తియార్, సుబ్బరాయుడు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: విద్యార్థి దశ నుంచి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం పిలుపునిచ్చారు శనివారం ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా మొక్కలు నాటారు. వాతావరణ కాలుష్యం నివారించాలంటే పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ - 2 శ్రీనివాసులు, హెచ్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని 20 పంచాయితీలలో మూడవ శనివారం సంద ర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో నాగమణి తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించారు పంచాయతీలలో మొక్కలు నాటడం, కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించడం, గ్రామాల్లోని వీధులను శుభ్రపరచడం, అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి శనివారం ఆయా పంచాయతీ నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కృష్ణపట్నం పంచాయితీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో నాగ మణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి హేమంత్ కుమార్, కష్టపట్టణం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక మండల పరిధిలోని రైతులు 1 బి అడంగల్ కోసం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతీ రైతుకు పాస్ బుక్, 1బీ అడంగల్ వచ్చేటట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య రైతులు పాల్గొన్నారు

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు
విశ్రాంత ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కావలి: శనివారం గుంటూరు నగరంలోని న్ జి కళ్యాణ మండపంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘం యొక్క వ్యవస్థాపక సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 3 సం.లకు కాలపరిమితితో ఒక వ్యవస్థాపక కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది... అధ్యక్షులుగా కేటీ రాజు (విశాఖ జిల్లా)గారిని,ప్రధాన కార్యదర్శిగా మన నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన తుమ్మల రామిరెడ్డి, అడ్వకేట్ ని ఎన్నుకోవడం జరిగింది.. అలాగే నెల్లూరు నగరానికి చెందిన బి సరేంద్ర రెడ్డి ని ప్రధాన సలహా దారుగా ఎన్నుకొన్నారు.ప్రధాన కార్యదర్శి తుమ్మల రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల అకుంఠిత దీక్షతో పనిచేసి వారి సమస్యలను పరిష్కారం అయ్యేట్లుగా కృషి చేస్తామని తెలియచేశారు..డిఆర్టి కేసుల పరిష్కారం, కంప్యూటర్ ఇంక్రి మెంట్ లో ఉన్న అలోవెన్స్ ల తేడా మొత్తం సాధించడం, మేనేజ్మెంట్ వారితో మాట్లాడి అందరికీ వర్తించే విధంగా మేనేజ్మెంట్ సబ్సిడీతో ఆరోగ్య భీమా పథకం అమలు చేయించడం ప్రథమ కర్తవ్యాలుగా చేస్తామని తెలిపారు..ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి ,జనరల్ మేనేజర్ రఘునాథ రెడ్డి పాల్గొని రిటైరీ ల సమస్యలను తమ పరిధిలోనిని వెంటనే పరిష్కరిస్తామని తెలియపరచారు..ఈ కార్యక్రమాన్ని అఖిల భారత గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం సెక్రెటరీ జనరల్ కామ్రేడ్ వెంకటేశ్వర రెడ్డి,ఆంధ్ర , తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవి కాంత్ నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు రాష్ట్రం నలుమూలల నుండి భారీగా హాజరైనట్లు ఆయన తెలిపారు.అధ్యక్షులుగా కేటీ రాజు (విశాఖ జిల్లా)ని,ప్రధాన కార్యదర్శిగా మన నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన తుమ్మల రామిరెడ్డి, అడ్వకేట్ ని ఎన్నుకోవడం జరిగింది.. అలాగే నెల్లూరు నగరానికి చెందిన బి.నరేంద్ర రెడ్డి ని ప్రధాన సలహా దారుగా ఎన్నుకొన్నారు.ప్రధాన కార్యదర్శి తుమ్మల రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల అకుంఠిత దీక్షతో పనిచేసి వారి సమస్యలను పరిష్కారం అయ్యేట్లుగా కృషి చేస్తామని తెలియచేశారు..డి ర్ టి కేసుల పరిష్కారం,కంప్యూటర్ ఇంక్రి మెంట్ లో ఉన్న అలోవెన్స్ ల తేడా మొత్తం సాధించడం, మేనేజ్మెంట్ వారితో మాట్లాడి అందరికీ వర్తించే విధంగా మేనేజ్మెంట్ సబ్సిడీతో ఆరోగ్య భీమా పథకం అమలు చేయించడం ప్రథమ కర్తవ్యాలుగా చేస్తామని తెలిపారు..ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి జనరల్ మేనేజర్ రఘునాథ రెడ్డి పాల్గొని రిటైరీ ల సమస్యలను తమ పరిధిలోనిని వెంటనే పరిష్కరిస్తామని తెలియపరచారు..ఈ కార్యక్రమాన్ని అఖిల భారత గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం సెక్రెటరీ జనరల్ కామ్రేడ్ వెంకటేశ్వర రెడ్డి,ఆంధ్ర , తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవి కాంత్ నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు రాష్ట్రం నలుమూలల నుండి భారీగా హాజరైనట్లు ఆయన తెలిపారు.

తాటిచెట్లపాలెంలోస్వస్త్ నారీశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర-బిట్రగుంట: స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లోభాగంగా బోగోలు మండలం పరిధిలోని తాటిచెట్ల పాలెంలో వైద్యశిబిరం నిర్వహించి 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తదానం, అవయవ దానంగురించిగ్రామప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు 5సంవత్సరాలలోపు పిల్లలకి వ్యాధి నిరోధకటీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో నాగులవరం సహకార వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్ వాయిల. సుధాకర్, నాగరాజు, సర్పంచ్ గిరిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ,కావలి సిడిపిఓ సౌజన్య, ప్రాథమిక ఆరోగ్య కంద్రం వైద్యసిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ మీదుగా మరో అమృత్ భారత్ రైళ్లు

:బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బోలా

విశాలాంధ్ర:-మనుబోలు : రైల్వే శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి రైల్వే భద్రత దళ వ్యవస్థాపక దినోత్సవం శుభాకాంక్షలు సెప్టెం బర్ 20 భారత్ రైల్వేస్ మరో అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ను ప్రారంభించారని బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బోలా శీను తెలిపారు. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న 11 అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ లలో కొన్ని రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తున్నాయి, తాజాగా మరో సర్వీస్ ఏపీ మీదుగా కలుపుతూ అందుబాటులోకి రానుందన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి
ఈ శనివారం ఆదాయం రూ5,77,144రూ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం. వలేటివారిపాలెం మండలం లోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాల కొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంను దర్శించు కొనుటకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 5,77,144 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అన్న ప్రసాదముద్వారా రూ 1,51,084రూపాయలు, అంతరాలయ దర్శనం రూ.50,000రూ.మొత్తం 5,77,144రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహ ణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

దగదర్తి ఎయిర్పోర్ట్ పనులు త్వరలో ప్రారంభం

(మొదటి పేజి తరువాయి) ప్రారంభమవుతుందని అన్నారు. రెండు సంవత్సరాల్లో విమానాశ్రయం పూర్తవుతుందని ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ దాదాపు పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దూరదృష్టిని ప్రశంసిస్తూ సాధారణంగా ఐఏఎస్ అధికారులు చేసే స్థాయి పరిశోధన, డేటా సేకరణ పనులు ఎమ్మెల్యే స్వయంగా చేసి సిద్ధం చేశారు. కావలి అభివృద్ధి కోసం పూర్తి వివరాలతో ప్రణాళిక సిద్ధం చేశారు. దీని వలన ప్రభుత్వ అధికారుల పనులు మరింత సులభమయ్యాయని పేర్కొన్నారు. కావలి అభివృద్ధికి కీలకమైన ఈ దగదర్తి విమానాశ్రయం ప్రాజెక్టు పూర్తి అయితే, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా విశేషంగా దోహదపడ సుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆలయంలో మొక్కలు నాటిన నాయకులు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక దుర్గంపై వెలసి ఉన్న ఉదయలక్ష్మి పురాతన ఆలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మొక్కలు శనివారం నాటారు. మొదటిగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచి పారిశుద్ధ్యం మెరుగుపరిచారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మూలే బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా పార్టీ పిలుపుమేరకు పక్షోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గుడినరవ లో జరిగిన వైద్య శిబిరంలో పాల్గొని ఉత్తమ వైద్య సేవలు అందించిన సిబ్బందికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు వెంకట స్వామి నాయుడు మోటు పోగుల చెన్నయ్య కైలాస్ కోట సుధీర్ మాదాల మల్లేశ్వరరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కలువాయిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కలువాయి : చాగనం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ పెళ్లకూరు వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద నేత్రాలయం తిరుపతి శాఖ వారి సౌజన్యంతో ఆదివారం ఉదయం కలువాయి మండల కేంద్రంలోని సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

గ్రీన్ ఆంధ్రప్రదేశ్ మనందరి బాధ్యత : నుడా చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం జీవితంలో భాగం కావాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు . సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నుడా కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం పని చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భముగా ఆయనే స్వయంగా పరిసరాలను శుభ్ర పరిచి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రకృతిని స్నేహితుడిగా భావించాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలుపును ఆదర్శంగా తీసుకుని తాను ఐ లవ్ నెల్లూరు నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు తమ వాహనాల వెనుక భాగంలో , దుకాణాల ముందు ఐ లవ్ నెల్లూరు బోర్డును ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణం బాగుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని కోటంరెడ్డి వెల్లడించారు. ఐ లవ్ నెల్లూరు నినాదాన్ని ప్రతి గడపకు తీసుకెళ్తే సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం కూడా నెరవేరుతుందని తెలిపారు. నాది అనే భావన కలిగినప్పుడు మాత్రమే గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. వాటిని అనుబంధంగా గ్రీన్ ఆంధ్రప్రదేశ్ వంటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని వెల్లడించారు. నుడా లో జరిగిన ప్రోగ్రాం లో సెక్రటరీ అల్లంపాటి పెంచలరెడ్డి. అన్ని విభాగాల హెచ్ఓడి లు, అధికారులు పాల్గొన్నారు

గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహారం తప్పనిసరి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. కందుకూరు ప్రాజెక్ట్ వలేటివారిపాలెం 2 సెక్టార్ లోని కాకుటూరు గ్రామంలో సీడీపీఓ సూచనల మేరకు పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అభ కార్డ్స్ చేయించుకోవాలని 3నుంచి 6 సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ సెంటర్లో వున్న పిల్లలందరికి అపార్ ఐడిలు క్రియేట్ చేయాలి అని అన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటించి పరిశుభ్రత, ప్రకృతి, పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను మరియు హరితాంధ్రప్రదేశ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. సునీత, స్కూలుటీచర్ ఎం. సుకన్య అంగన్వాడీ కార్యకర్తలు హైమావతి, వెంకటేశ్వరమ్మ, రమాదేవి, ఆయా శ్రావణి గ్రామస్థులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని తెలుగు రాయపురం ఎంపీపీ పాఠశాల పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా హెచ్ ఎం జీవీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛత పాటించి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మొక్కలను పెంచి ప్రకృతి కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ వి కృష్ణారెడ్డి, డి వినోద్, ఈ కొండారెడ్డి పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనార్ధన్ స్కూల్ కమిటీ చైర్మన్ అమృత, రామ్ అనిల్ రెడ్డి, గ్రీన్ అంబాసిడర్స్, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ భగవాన్ వెంకయ్య స్వామికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి దేవస్థానం వద్ద శనివారం సందర్భంగా స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించడం జరిగినది. స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పణ అష్టోత్తర శత నామావళి పూజ, ధుని పూజలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా మనుబోలు గ్రామానికి చెందిన పోలంరెడ్డి వెంకటేశ్వరుల రెడ్డి, మల్లీశ్వరి, కుమారుడు భాస్కర్ ,లక్ష్మి స్వరూప, రాజా రెడ్డి వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

కలువాయిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-కలువాయి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కలువాయిలో ఎంపీడీవో ఏ శైలజ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బివిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శైలజ, ఈఓపిఆర్డి జివి రమేష్ బాబు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ అలీ, ఏపీవో సునీల్, పంచాయతీ కార్యదర్శి ఎన్ సుధాకర్, ఉపాధ్యాయులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిపూడి రోడ్డుకు మరమత్తులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరు నుండి మామిడిపూడికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారిపోవడంతో వర్షం పడితే నీరు గుంటలలో నిలిచి వాహనదారులకు పాదచారులకు ఇబ్బంది కరంగా మారడంతో టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ తాత్కాలికంగా గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. శనివారం ముత్తుకూరు రోడ్డు నుండి సాయిబాబా మందిరం వరకు ఉన్న ప్రధానమైన వర్షపు నీరు నిల్వ ఉన్న గుంతలను టిప్పర్లతో కంకర తోలి వాటిని పూడ్చారు. శుక్రవారం కురిసిన వర్షానికి ఈ రోడ్డుపై భారీగా వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. స్థానికుల కోరిక మేరకు తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్లయ్య, రవి, ముత్యం గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మనుబోలు: అంగన్వాడి సెంటర్ నుండి అందించే సేవలు, పౌష్టికాహార ఉపయోగాలను సద్వినియోగం చెసుకోవాని మడమనూరు సెక్టార్ అంగన్వాడి సూపర్ పద్మజ తెలిపారు. పోషణ్ మాసోత్సవాలలో బాగంగా మనుబోలు మండలం లోని మడమనూరు సెక్టర్ పరిధిలోని గోట్లపాలెంలోని అంగన్వాడి కేంద్రంలో వెంకటా చలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడి పిఓ విజయలక్ష్మి పర్యవేక్షణలో సూపర్ వైజర్ పద్మజ పోషణ మహ కార్యక్రమంలో తల్లులకు, బాలిం తలకు గర్భవతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో మడమనూరు సెక్టర్ సూపర్వైజర్ పద్మజ,అంగన్వాడీ కార్యక ర్తలు: జానా వసుందర, అక్కంపేట అంగన్వాడీ టీచర్ రమణమ్మ, వడ్లపూడి అంగన్వాడి టీచర్ మస్తానమ్మ, మహిళా పోలీస్ ఆయా,అశా వర్కర్లు, ఏఎన్ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

నృసింహ స్వామివారికి పల్లకి సేవ

విశాలాంధ్ర-రాపూరు : పెంచలకోన క్షేత్రం నందుశనివారం సందర్భంగా ఉదయం గం.4 లకు స్వామివారికి అభిషేకం 10.30 లకు శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, మరియు సాయంత్రం గం.5.30.లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో నడుమ సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. భక్తు లకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

విశాలాంధ్ర-కావలి: సమాజంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా చెట్లు నాటి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులుఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు శనివారం వెంగళరావు నగర్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లోక్ ఆదాలత్ సభ్యులు మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు మాలకొండ రెడ్డి విచ్చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని పేర్కొంటూ ప్రజలు వాయు కాలుష్యం ధ్వని కాలుష్యం నుండి రక్షణ పొందాలి అంటే విరివిగా మొక్కలు పెంచి మరియు వృక్ష సంపదను కాపాడుకుని పర్యావరణ పరిరక్షణ కొరకు నిరంతరము కృషి చేసినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ శ్యామ్ సుధాకర్ మరియు పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఒంటేరు మీనాక్షి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

గిరిజన కాలనీలో అన్నదానం

విశాలాంధ్ర-కావలి: ఈ రోజు శనివారం సంయుక్త సేవా సంస్థ సభ్యులు వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న నేలపాటి.వెంకటరమేష్ నేడు వారి తల్లి నేలపాటి.విజయమ్మ జ్ఞాపకార్థంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా కావలి పట్టణం పరిసర ప్రాంతమైన ముసునూరు వినాయక గిరిజన కాలనీలోని పేదలందరికీ అన్నదానం చేయించారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ సభ్యులు నేలపాటి వెంకటరమేష్ వారి తల్లి జ్ఞాపకార్థంగా పేదలకు ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాత నేలపాటి.వెంకట రమేష్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజశారు. అలాగే వారి తల్లి నేలపాటి. విజయమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా ప్రార్థించారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి: జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతీ నెల మూడవ శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులందరూ కళాశాల ఆవరణలో సమావేశమై స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ వి.వసుంధరా దేవి మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన ప్రకృతి అంతా హరితంగా, పచ్చదనంగా ఉండటమే కాకుండా సకల జీవరాశికి అవసరమైన ప్రాణవాయువు అందుతుందన్నారు. కావలి ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ అరుణ సౌజన్యంతో కళాశాల ఆవరణలో వివిధ రకాల నీడ నిచ్చే మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డా.ఆర్.మాల్యాద్రి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళా శాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు.

స్వంత నిధులతో రోడ్డు మరమత్తులు చేసిన ఈగా

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈగ రాజా రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం బొంతల సంఘం (ఎస్టీ కాలనీ) మరియు అరుంధతివాడ (ఎస్సి కాలనీ) రోడ్డు మరమ్మతులు గుర్రై ఉండడం వలన వాటిని మరమ్మత్తుల నిమి త్తం మట్టితోలి ప్రజలకు ఇబ్బందిక రంగా ఉన్నటువంటి మార్గాలను తమ సొంత నిధులతో చేయించడం జరిగిందని,భవిష్యత్తులో కూడా ఇలాంటి పనులకు చేయటానికి ఎల్లప్పుడూ అందరికి అందుబాటులో ఉంటానన్నారు.

విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: జెఏసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లా సర్కిల్ ఆఫీస్ వద్ద విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో 6 రోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు, ఇంజనీర్లు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిం చారు. ఈ సందర్భాగ జేఏసీ నాయకులు తల మంచి శ్రీనివాసులు మాట్లాడుతూ "విద్యుత్ ఉద్యోగుల కార్మికుల న్యాయమైన సమస్యల పట్ల యాజమాన్యం ప్రభుత్వమే తక్షణమే సానుకూలంగా స్పందించి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమస్యలు పరిష్కారానికి ముందుకురావాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జేఏసీ నాయకులు, పి దామోదర్, శ్రీనివాసులు, షేక్ నజీర్ ఖాన్,వి వెంకటే శ్వర్లు, రఫీ, నవాబ్ జాన్, కాంట్రాక్టు యూనియన్ నాయకులు, షేక్ హజరత్ వలి,పి కృష్ణ, ఏ.రమణారెడ్డి, టీ.నాంచారయ్య ,బి నవీన్ ప్రసాద్, ఫిరోజ్, సంతోష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణకు నిధులు కేటాయించి కోవూరు, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల రైతంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. శాసనసభ సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 130 ఏళ్ల క్రితం 4. 5 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన కనిగిరి రిజర్వాయర్లో దశాబ్దాల తరబడి పూడిక తీయని కారణంగా వాటర్ స్టోరేజ్ కెపాసిటీ 2.5 టీఎంసీలకు పడిపోయిందన్నారు. సరైన మెయింటెనెన్స్ లేక క్రస్ట్ గేట్లు తుప్పు పట్టి రిజర్వాయర్ లో నీళ్లు వృధాగా పోతున్నాయని ఆమె అసెంబ్లీలో ప్రస్తావించారు. కోవూరు, ఆత్మకూరు,కావలి నియోజకవర్గాలలోని 1 లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే కనిగిరి రిజర్వాయర్ ను ఆధునికరించి డెల్టా ప్రాంత రైతులను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలో ఉన్న కోవూరు నియోజకవర్గంలో చాలా చోట్ల పెన్నా పొర్లు కట్టలు చాలా బలహీనంగా ఉన్నాయన్నారు. 2021లో పెన్నా నదికి వచ్చిన వరదల సమయంలో కోవూరు నియోజకవర్గం 75 శాతం నీట మునిగి వరి, ఆక్వా రైతులు కోట్ల రూపాయలు నష్టపోయిన విషయాన్ని ఆమె సభ దృష్టికి తెచ్చారు. అప్పటి వరదల సందర్భంగా వంతెనలు కొట్టుకుపోయాయని గత ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో చాలా గ్రామాలకు రాకపోకలకు అంతరాయంగా ఉందన్నారు. చారిత్రాత్మక పల్లిపాడు గాంధీ ఆశ్రమం వరద కోతకు గురైన సంఘటనను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. రానున్న వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని కరకట్టలు బలహీనంగా ఉన్న పెనుబల్లి, కోవూరు, ముదివర్తి ప్రాంతాలలోపెన్నానది పొర్లు కట్టలు బలోపేతం చేయాలని కోరారు. కనిగిరి రిజర్వాయర్ పూడిక తొలగింపు, బండ్ స్ట్రెంతనింగ్, గేట్ల రీప్లేస్మెంట్, అలాగే పెన్నా పరివాహక ప్రాంతంలోని కరకట్టల పటిష్టత పనులు తక్షణమే చేపట్టి కోవూరు ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు.

ఘనంగా ఏఎంసి చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోల్లో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన నాయకులు ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పలువురు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ప్రెసిడెంట్ రామకృష్ణయ్య, సానే వెంకట రమణయ్య, శివుడు రాజా గౌడ్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ చౌదరికి ఘన సన్మానం

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : చక్కెర పరిశ్రమల్లో దశాబ్దాల కాలంగా విశేష సేవలు అందిస్తున్న నెల్లూరు జిల్లా ఈదూరుకు చెందిన రావి సుధాకర్ చౌదరిని ది సౌత్ ఇండియన్ షుగర్ కేన్ అండ్ షుగర్ టెక్నాలజిస్ట్ అసోసియేషన్ వారు ఘనంగా సత్కరించారు. తిరుపతి నగరంలోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల చక్కెర పరిశ్రమల నిర్వాహకులు , అనుబంధ యూనిట్లకు సంబంధించిన వారితో సిస్టా 54 వ కన్వెన్షన్ ను ఘనంగా నిర్వహించారు. అగ్రికల్చరల్ బీఎస్సీ , ఎమ్మెస్సీ పూరి చేసి వివిధ షుగర్ ఫ్యాక్టరీలలో అనేక హోదాలో సుధాకర్ చౌదరి పనిచేసి విశేష కృషి చేశారన్నారు. అనేకసార్లు కేంద్ర మంత్రులు చేతులు మీదుగా జీవిత సాఫల్య పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నాన్నారు. 2015 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనను షుగర్ కేన్ ఎక్స్పెర్ట్ కమిటీ చైర్మన్ గా నియమించారని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి చేసిన కృషి ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛంద లో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లావ్యాప్తంగా శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా సుమారు 5 లక్షల మంది పాల్గొంటున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. శనివారం బీవినగర్ లోని పార్క్ లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుండి స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నెల్లూరులో నిర్వహిస్తున్నామన్నారు. ఈవారం ప్రత్యేకంగా గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మండలాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో ఈరోజు స్వర్ణాంధ్ర స్వచంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నవంబర్ మాసంలో వర్షాలు రానున్న నేపథ్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నగర పరిధిలో ఇంటింటి నుండి చెత్తను సేకరించడం జరుగుతున్నదని అయితే ప్రజలు తమ వంతులో భాగంగా తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి అందించాలన్నారు. తద్వారా చెత్తను పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియ సులభతర మవుతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఐఓ ఆధ్వర్యంలో స్థానిక డీకే డబ్ల్యూ కాలేజీలో మొక్కలు నాటారు. మొక్కలు నాటిన అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఫ్లిప్‌కార్ట్ ది బిగ్ బిలియన్ డేస్‌లో

ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక ధర, అమ్మకాలు

విశాలాంధ్ర-నెల్లూరు: భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, తమ వార్షిక షాపింగ్ ఫెస్టివల్, ది బిగ్ బిలియన్ డేస్ కోసం సిద్ధమవుతున్న వేళ, పెట్రోల్ మరియు ఎలక్ట్రిక్ వాహనాలలో విస్తృత ఎంపిక అవకాశాలను అందించటం ద్వారా భారతదేశం ద్విచక్ర వాహనాల కోసం షాపింగ్ చేసే విధానాన్ని మార్చడానికి సిద్ధంగా ఉందని ఫ్లిప్‌కార్ట్ ఎలక్ట్రానిక్స్ విభాగ ప్రతినిధి సుజిత్ అగాషే తెలిపారు. పండుగ సీజన్ ప్రారంభం కావడంతో, వైవిధ్యం, స్థోమత, నమ్మకం, 24 గంటలూ కస్టమర్ మద్దతు కలయికను అందించడం ద్వారా ద్విచక్ర వాహనాలకు ఇష్టమైన గమ్యస్థానంగా తన స్థానాన్ని ఫ్లిప్‌కార్ట్ బలోపేతం చేస్తోందన్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో కమ్యూటర్లు, పనితీరు, ప్రీమియం బైక్‌ల నుండి అత్యధి కంగా అమ్ముడవుతున్న స్కూటర్లు , ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విస్తృత పోర్ట్‌ఫోలియో వుంది. వీటిలో హీరో, టీవీఎస్, బజాజ్, సుజుకి, టీవీఎస్ ఐక్యూబ్, చేతక్, ఏథర్, వీడా, ఓలా ఆంపియర్ వంటి అనేక ప్రముఖ బ్రాండ్‌లు ఉన్నాయన్నారు. బిగ్ బిలియన్ డేస్ 2025లో జావా యెజ్డి, కెటిఎమ్ ట్రయంఫ్‌లతో పాటు విభిన్న ప్రీమియం మోటార్‌సైకిల్ ఎంపిక అవకాశాలను అందించడంతో పాటుగా రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్స్ విడుదలలు కూడా జరుగనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్టీ రేటు సవరణ లో భాగంగా 350 సీ సీ కంటే తక్కువ ఉన్న ద్విచక్ర వాహనాలపై పన్నును 28 శాతం నుండి 18 శాతం కి తగ్గించడంతో కస్టమర్‌లు ఇప్పుడు తమ కొనుగోళ్లపై విలువను పెంచుకునే అవకాశం ఉందన్నారు. సరైన సమయంలో చేసిన ఈ విధాన మార్పు ఫ్లిప్‌కార్ట్ యొక్క పండుగ డీల్స్, ఫైనాన్సింగ్ ఎంపికలతో సమలేఖనం చేయబడిందని తెలిపారు. ఎక్కువ మంది కస్టమర్‌లు కొనుగోళ్ల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల వైపు మొగ్గు చూపుతున్నందున, ఫ్లిప్‌కార్ట్ ఈ మార్పును డిజిటల్‌గా ప్రారంభించబడిన , పారదర్శకతతో యాక్సెసిబిలిటీ, సౌలభ్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమగ్రమైన ఆన్ రోడ్ ధర నిర్ణయం, డిజిటల్ బీమా మరియు ఫైనాన్సింగ్ ఎంపికలతో, ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లు తగిన సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయం తీసుకునేలా అధికారం కల్పిస్తోందని చెప్పారు.

మత్స్యకారులకు పట్టుబడ్డ కడలూరు మరబోటు

విశాలాంధ్ర- బిట్రగుంట: వాస్తవాధీన రేఖను అధికమించి తమిళనాడు నుండి ఆంధ్ర తీర ప్రాంతం లోనికి ప్రవేశించి అక్రమంగా చేపల వేట సాగిస్తున్న కడ లూరుకు చెందిన మరబోటు శని వారం బోగోలు మండలం జువ్వల దిన్నె వీర ప్రాంతం లోని మత్స్యకారులకు పట్టుబ డింది. గతంలో కూడా ఇదే విధంగా చేపల వేట సాగిస్తూ మైపాడు ప్రాంతంలోని మత్స్యకారులకు పట్టుపడ్డ మర బోటును జోగోలదిన్నెలోని ఫిషింగ్ హార్బర్ వద్ద భద్రపరచి ఉండగా శనివారం మరో బోటు పట్టుబడింది తమిళనాడుకు చెందిన జాలర్లను తమ ఆధీనంలో ఉంచుకొనగా వారిని విడిపించేందుకు పోలీసు యంత్రాంగం పెద్ద ఎత్తున జువ్వలదిన్నెకు తరలివచ్చారు రాష్ట్ర ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీ జువ్వలదిన్నె పర్యటనకు వచ్చిన సమయంలో తమిళనాడు మరబోటు పట్టు పడడం ప్రత్యేకతను సంతరించుకుంది అధికారులు ఇరు రాష్ట్రాల మత్స్యకారులతో సంప్రదింపులు జరుపు అయితే అడ్డుపడ్డ తమిళ నాడు మరబోటులో ఆంధ్ర జాలర్లపై దాడి చేసేందుకు అవసరమైన రాళ్లు బాంబులు,మారనాయుధాలు ఉన్నట్లు సమాచారం

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. కందుకూరు పట్టణంలో శనివారం ఉదయం 8 వ వార్డు క్లబ్ రోడ్డు నందు జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముం దుగా అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలతో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మొక్కలు నాటారు. అనంతరం క్లబ్ రోడ్డు నందు 18 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ 'కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ వైద్య సదుపా యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే నాగేశ్వరరావు అధికారులతో కలిసి ప్రారంభించారు.. అనంతరం తలి చిన్నారుల కోసం పాలిచ్చే ప్రత్యేక గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె అనూష, ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ బ్యూల గ్రేస్, స్టెల్లా కారుణ్య, రమా ప్రియ, ధర్మతేజ, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ పరిశీలకులు ఘట్టమనేని హరిబాబు, మన్నేపల్లి వరప్రసాద్, రాష్ట్ర విద్యాశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసులు, కొడాలి కోటేశ్వరరావు, చదలవాడ కొండయ్య, ప్రైమరీ హెల్త్ సెంటర్ చైర్మన్ కొచ్చర్ల శ్రీను, కాకుమాని మల్యాద్రి చేవూరి రమేష్, చుండి అక్కయ్య, కొచ్చర్ల తనూజ్, ద్రోణాదుల అశోక్ బాబు, కొచ్చర్ల మురళీకృష్ణ, కొచ్చర్ల శ్రీహరి, బెజవాడ ప్రసాద్, కల్లూరి శైలజ, షేక్ సలాం, గద్దం మాలకొండయ్య, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకట కృష్ణ, రావూరి రామకోటయ్య, షేక్ మున్నా, మురారి శెట్టి సుధీర్, కొత్తూరి వెంకట సుధాకర్,మేడ మల్లి కార్జున, గుర్రం మధు, భవనాసి వెంకటేశ్వర్లు, షేక్ రూబీ, అహ్మద్ బాషా, జియావుద్దీన్, మూస, కళ్యాణ్, ఖాదర్ బాషా, చనమాల శ్రీధర్, శ్యామ్, పాలేటి కోటేశ్వరరావు, మంచిరాజు మురళీకృష్ణ, అన్నివార్డు అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఆటల పోటీలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాలఆటల పోటీలు కబడ్డీ, చెస్, టగ్ ఆఫ్ వార్ పోటీలను ప్రారంభించారు. కబడ్డీ పోటీల్లో ఆత్మకూరు డా. డిగ్రీ కళాశాల,మరియు జెనెక్స్ డిగ్రీ కళాశాల నెల్లూరు ఫైనల్స్ కు చేరుకున్నాయి. టగ్ ఆఫ్ వార్ లో జనక్స్ కళాశాల విన్నర్స్, జవహర్ భారతి కళాశాల రన్నరప్ గాను నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వరకుమారి, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా వెంకట్రా యులు, పోటీల నిర్వాహణా కార్యదర్శి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు యూనివర్సిటీ పరిశీలకులుడా.పి ప్రసాద్ రెడ్డి, డా టి.శ్రీనివాసులురెడ్డి,రవీంద్ర బాబు, కోచ్ లు, మేనేజర్లు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.